తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

25 మార్చి 2025

సంపుటి : 269

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## హైకోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

- నాణ్యత లేదని పిటిషన్
- పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, తరంగాలు**

గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో

-మిగతా 2 లో



## ఎంపీల జీతాలు పెరిగినాయ్

కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం

ఎంపీల పెన్షన్ కూడా భారీగా పెంపు

**న్యూఢిల్లీ, తరంగాలు**

పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ

-మిగతా 2 లో



# సహాయక చర్యలు కొనసాగించండి

**ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై ఫోకస్**

- -అవసరమైతే కేంద్ర పర్మిషన్ తీసుకోండి..
- -సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు
- -సీఎస్‌ను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, తరంగాలు**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్

-మిగతా 2 లో

# పల్లెల్లో పడకేసిన పాలన



- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
- పల్లెల దుస్థితిపై కేటీఆర్ మండిపాటు

**హైదరాబాద్, తరంగాలు**

కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం

-మిగతా 2 లో

# ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి



- ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా
- అసెంబ్లీలో గళమెత్తిన అక్బరుద్దీన్

**హైదరాబాద్, తరంగాలు**

ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి..ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బరుద్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దేశించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు

-మిగతా 2 లో



## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ తరంగాలు**

అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా,

-మిగతా 2 లో



## ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా..?

అరెస్టు చేసిన ఆశావర్కర్లను వెంటనే విడుదల చేయాలి

**హైదరాబాద్, తరంగాలు**

అక్రమంగా అరెస్టు చేసిన ఆశా కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్‌చేశారు ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం, ఎందుకింత నిరంకుశత్వం? ఇందిరమ్మ రాజ్యంలో

-మిగతా 2 లో



## కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చ

సీఎం రేవంత్, భట్టి తదితరుల రాక

**న్యూఢిల్లీ,**

కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. దిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్

-మిగతా 2 లో



## ఎల్‌ఆర్‌ఎస్ గడువు పొడిగించేది లేదు

నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు

త్వరలోనే భూముల విలువ పెంపు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, తరంగాలు**

ఎల్‌ఆర్‌ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్‌ఆర్‌ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని..

-మిగతా 2 లో

# సహాయక చర్యలు కొనసాగించండి

(మొదటి తరువాయి)

సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

(మొదటి తరువాయి)

న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి ముందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

## ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా..?

(మొదటి తరువాయి)

మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారన్నారు. కాంగ్రెస్ చేసిన నయ వంచనపై ఎక్కడిక్కడ నిలదీస్తున్నారని పేర్కొన్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ తప్పించుకుంటుందని ఎద్దేవా చేశారు. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇంకా ఎన్నాళ్లూ హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. ఎన్నికల హామీ ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

(మొదటి తరువాయి)



ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాగ్రెంస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపుచేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు



(మొదటి తరువాయి)

ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబందించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.

## ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాల పెంపు

- ధాన్యం కొనుగోళ్లలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచుతాం..: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



-నల్లగొండ

ధాన్యం కొనుగోళ్లలో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతామని, ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచుతామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వద్ద పానగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ రబీలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, అవసరమైతే ధాన్యం రాకను బట్టి కేంద్రాలు పెంచుతామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలూ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యానికి ప్రోత్సాహం ఇవ్వడంలో భాగంగా 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, ఉగాది నుంచి హుజూర్‌నగర్‌లో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు

## హైకోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

(మొదటి తరువాయి)

పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

## ఎంపీల జీతాలు పెరిగినాయ్

(మొదటి తరువాయి)

ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

## పల్లెల్లో పడకేసిన పాలన

(మొదటి తరువాయి)



వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి




(మొదటి తరువాయి)

ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు పరిశీలనాత్మకంగా, ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# నిరుపేద కుటుంబానికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత

**-బొమ్మెర సాయి ప్రియకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసిన**

**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి**





**రాయపర్తి,మార్చి 24,తరంగాలు:** తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మిగిలిన బొమ్మెర సాయి ప్రియా కు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.రాయపర్తి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మెర సతీష్ ఇటీవల మరణించగా వారి కూతురు బొమ్మెర సాయి ప్రియా అనాధగా మారింది. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి బొమ్మెర సతీష్ చిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి,గారే నర్సయ్య, కర్ర రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,పార్టీ ముఖ్య నాయకులు ఎండీ అక్బర్,చందు సతీష్,ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి

**సిపిఎం మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్**



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 24,(తరంగాలు):** ఈనెల 27న తాసిల్దారులుగా ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు కాటు సుధాకర్ పేర్కొన్నారు. మండలంలోని రేగడి తండా గ్రామపంచాయతీ, మండల కేంద్రంలో ని కాట సుధాకర్ ఆధ్వర్యంలో నిండిన పంటలను పరిశీలి, స్థానిక సమస్యలకు సర్వే చేయడం జరిగింది. మాట్లాడుతూ ఉండిన పంటలకు 50 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం రైతు సంక్షేమమే ధ్వేయం అని గొప్పలు చెప్పి సీఎంపంటలు ఎండి రైతులు అల్లాడుతుంటే, కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎండిన పంటలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీతో పెట్టిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. పింఛన్ల మంజూరు, కొత్త రేషన్ కార్డులు, ప్రజాసమస్యలు పరిష్కరించాలని ఉన్నారు.రైతులు ప్రజలు, కార్మికులు, అందరూ ఈ నెల 27న తాసిల్దార్ ఎదుట జరిగే ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండె బోయిన రాజు, జిల్లా సభ్యులు షబానా, రజిత , నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్లో సెలక్షన్స్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 24 తరంగాలు:** జిల్లా గిరిజన బాలుర విద్యార్థులకు తెలియజేయునది. ఏమనగా ఈనెల 12-03-2025 నుండి 16-03-2025 మరియు 17-03-2025 నుండి 20-032025 వరకు వివిధ జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్ లో పాల్గొనినటువంటి విద్యార్థులకు, ఫైనల్ సెలెక్షన్స్ ఈ నెల తేది: 26-03-2025 నుండి 28- 03-2025 వరకు మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడ లోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ యందు నిర్వహించబడునని, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి దేశీరాం నేడు ఒక ప్రకటనలో తెలిపారు.మోడల్ స్పోర్ట్స్ స్కూల్ యందు ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు. 5 వ తరగతిలో 40 సీట్లు, 6 వ తరగతిలో 8 సీట్లు, 7 వ తరగతిలో 6 సీట్లు, 8 వ తరగతిలో 4 సీట్లు, 9 వ తరగతిలో 6 సీట్లు,10 వ తరగతిలో 16 సీట్లు కలవని ఇట్టి ఖాళీలను బ్యాటరి టెస్ట్ ద్వారా నింపబడునని కావున ఇట్టి అవకాశాన్ని గిరిజన విద్యార్థులు వినియోగించుకోగలరని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలకు కృషి చేద్దాం

**-డాక్టర్ వివేక్..కిసాన్ పరివార్ సీఈవో..**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 24 తరంగాలు:** భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం (డి ఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా కాగడాల ప్రదర్శన ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన మేధావి డాక్టర్ వివేక్ కిసాన్ పరివార్ సీఈవో హాజరయ్యారు. పట్టణంలోని వివేకానంద సెంటర్ నుండి అంబేద్కర్ కూడలి వరకు ఈ ర్యాలీ కొనసాగింది.అనంతరం భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్



వివేక్ మాట్లాడుతూ,"భగత్ సింగ్ జీవిత త్యాగం కేవలం ఒక చరిత్ర పాఠంగా మారిపోకూడదు. అది ప్రస్తుత యువతకు మార్గదర్శనంగా తీసుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా తీసుకుంటున్న నిర్ణయాలను



వ్యతిరేకిస్తూ విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యను కలిసిన వరంగల్ ఆర్యవైశ్యులు,పద్మశాలిలు

**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 24,(తరంగాలు):** మండల కేంద్రంలో మంచాల ఎల్లయ్య నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ ఆర్యవైశ్యులు,పద్మశాలి లు వారు నూతనంగా ఏర్పాటు చేసుకున్న ద్వారా మ్యానుఫ్యాక్చర్ కంపెనీ ప్రారంభోత్సవానికి ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డీసీసీబీ బ్యాంకు డైరెక్టర్ స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యని ఆహ్వానించారు.



## బాధిత కుటుంబానికి రూ. 90 వేల ఆర్థిక సహాయం.



**చెన్నారావుపేట,మార్చి 24, (తరంగాలు):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొండపర్తి కృష్ణమోహన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరిగింది.దింతో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, తోటి మిత్రులు,పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి రూ. 90.వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అండం కరుణాకర్ రెడ్డి,మెట్టు రమేష్, సాంబయ్య,తోట పవన్,నరిగే శివరాజు,ముంజ జగదీశ్వర్, ప్రదీప్ చౌదరి,బోనగల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పీజీ కళాశాలకు కేటాయించిన స్థలంలో నూతన భవనాన్ని తక్షణమే నిర్మించాలి

**-రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని తక్షణమే నియమించాలి.**

**-డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పీజీ కళాశాల ఎదుట ధర్నా.**

**-పీజీ కళాశాలను ఎత్తివేసే కుట్రలో అధికారులు**

**- ఎత్తేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తాం.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 24 తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పిజి కళాశాలకు కేటాయించిన స్థలంలో తక్షణమే నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కళాశాలకు రెగ్యులేట్ ప్రిన్సిపాల్ ను నియమించాలని డిఎస్ఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం) ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాలోతు శాంతి కుమార్, సూర్య ప్రకాశ్ లు మాట్లాడుతూ పీజీ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని నియమించాలని, ప్రిన్సిపాల్ లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని, పీజీ కళాశాలకు సొంత భవనం లేక బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు



అడ్మిషన్ కు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..... 2013 లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు (ఎస్ ఎఫ్ సి) ద్వారా కళాశాల ఏర్పాటయిందని, ఐదు సంవత్సరాల పూర్తి అయితే దానిని రెగ్యులర్ చేయాలని యూజీసీ నియమ నిబంధనలు అమల్లో ఉంది, అయినా సరే ఇప్పటికీ 13 సంవత్సరాలు గడుస్తున్నా కూడా రెగ్యులర్ కళాశాల నియమించకుండా ప్రభుత్వ అధికారులు, వీసీలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.... దాంతోపాటు ఈ కళాశాలకు 20 మంది ఉండవలసిన అధ్యాపకులు, కేవలం ఇద్దరితోటే నడిపిస్తున్నారని అది కూడా పార్ట్ టైం కింద ఇద్దరూ బోధిస్తున్నారని, దీని ద్వారా విద్యార్థులు ఏ విధంగా చదువుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.... తక్షణమే పిజీ కళాశాలకు నూతన భవనాన్ని కేటాయించాలని, అదేవిధంగా రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలని డిమాండ్ చేశారు, లేని యెడల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి సమరసిల పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వీరన్న, విద్యార్థినులు నిరోష, స్వప్న, అంజలి, రోహిణి, తదితరులు పాల్గొన్నారు...

తరంగాలు
Tharangalu Daily News Paper

# మతసామరస్యంకు చిహ్నం రంజాన్.

డాక్టర్ వివేక్.. కిసాన్ పరివార్ సి ఇ ఓ.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 24 తరంగాలు:**
మహబూబాబాద్ మతసామరస్యం కు చిహ్నం రంజాన్ పండుగ అని బహుజన వాది, సామాజిక కార్యకర్త డాక్టర్ వివేక్ అన్నారు.ఆదివారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఆప్యాయతలు.. .మతసామరస్యానికి ప్రతీక అని బహుజన మేధావి డాక్టర్ వివేక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఉమర్ ఫారుఖ్ మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసం అంతా భక్తి శ్రద్ధలతో ఖురాన్ పఠిస్తూ సేవా కార్యక్రమాలతో గడుపుతారన్నారు. రంజాన్ పండుగ ముస్లిం కుటుంబాల్లో సుఖ సంతోషాలు నింపాలని ఆ అల్లా ను వేడుకొంటూ ప్రత్యేకప్రార్థనలు నిర్వహించానన్నారు.ఈ విందు లో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.ద

# సమాచార హక్కు చట్టం ప్రజలు వినియోగించుకోవాలి

-జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి.



**చెన్నారావుపేట మార్చి 24 (తరంగాలు)**
ప్రజా ప్రయోజనాల కోసం పౌరుని హక్కులు భంగం కలిగినప్పుడు ఆ పౌరుని స్వేచ్ఛ కు అంతరాయం కలిగినప్పుడు సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధం లాంటి ఆయుధం గా పని చేస్తుందని వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని ఈ సమాచార హక్కు చట్టాన్ని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకొని తద్వారా న్యాయం పొందగలరని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట మండల సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నూతన కమిటీని త్వరలో వేయనున్నట్లు ఆసక్తి ఉన్నవారు జిల్లా అధ్యక్షుడికి గాని ప్రధాన కార్యదర్శి కి గాని ఫోన్ ద్వారా సంప్రదించి త్వరలోనేనూతనకమిటీలోపాల్గొనవలసిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ కమిటీని జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు కొత్త కమిటీ నీ వేయనున్నట్లు ఆసక్తి గలవారు 8074149324, 8464096180 నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# కోటగుళ్ల ను సందర్శించిన ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం





**గణపురం,మార్చి24(తరంగాలు)**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను ఇటలీకి చెందిన రాబర్టో ,మేఘా ఆధ్వర్యంలో ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం సోమవారం సందర్శించారు. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రభిషేకం అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇటలీ బృందం ఆలయ శిల్ప సంపదను తమ కెమెరాల్లో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకు న్నారు. హైదరాబాదులో నూతనంగా నిర్మించనున్న ఒక మండపానికి నమూనా కోసం కోటగుళ్ళని సందర్శించినట్లు ఇటలీ బృందం తెలిపారు.

# ఖమ్మం ప్రసూన హాస్పిటల్ లో అదుపుతప్పిన లిఫ్ట్






-ప్రాణాలు కోల్పోయిన పేషెంట్

**ఖమ్మం జిల్లా**
**బ్యూరో/మార్చి 24(తరంగాలు) ఖమ్మం :**
ఖమ్మం పట్టణం లో వైరా రోడ్ లో గల ప్రసూన ప్రైవేట్ ఆసుపత్రి లో అపరేషన్ చేసిన సట్టు సరోజని (62)అనే పేషెంట్ అపరేషన్ థియేటర్ నుండి ఐ సి యూ కు లిఫ్ట్ ద్వారా తరలించే క్రమం లో లిఫ్ట్ అదుపు తప్పి స్ట్రెచర్ పైనే ప్రాణాలు విడిచింది.ఈ విషయం పై ప్రాథమిక విచారణ నిమిత్తం డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులును ఆదేశించాగా, వెంటనే డాక్టర్ సైదులు తమ సిబ్బంది తో ఆసుపత్రి కి చేరుకొని విచారణ చేపట్టి ఆసుపత్రి డాక్టర్ ను అడిగి తెలుసుకొని సాంకేతిక లోపంతో లిఫ్ట్ అదుపు తప్పి ప్రమాదానికి గురి అయినట్లు గుర్తించి,అట్టి విషయం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి నివేదించారు. అనంతరం ఆసుపత్రి కి లిఫ్ట్ యొక్క స్థితిగతులు, కంపెనీ వివరాలు,ఎన్ని సంవత్సరాలనుండి వాడుతున్నారు, ఇంతకుముందు ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను పూర్తి నివేదిక సమర్పించాలని ఆసుపత్రి కి నోటీసు పంపించారు.పూర్తి నివేదిక వచ్చిన తదుపరి ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం అయితే చట్ట ప్రకారం చర్యలుంటాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.

# ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 24 తరంగాలు:**
ఈనెల మార్చి 26న, తానంచర్ల గ్రామంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు కోరారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలల ఉచిత కంటి ఆపరేషన్ ప్రోగ్రాంకు గత వారం రోజులుగా మండల కో ఆర్డినేటర్ జినక సువార్త తన సిబ్బందితొ క్యాంపియన్ చేస్తున్న సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామపంచయతీ ఆవరణలొ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ ఈనెల 26న, బుధవారం రోజున స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు.ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు జీరాక్స్ మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రెగ్యులర్ గా వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని , వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్ , అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలి






-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి,24 మార్చి,తరంగాలు:**
జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం మాదకద్రవ్యాల జిల్లా నిరోధక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలనీ,గంజాయి,డ్రగ్స్ రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి,హైవే ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు.జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ పంపిణీ చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేయాలన్నారు.డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనని, గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన 350 ప్రహరీ క్లబ్ ల ద్వారా విద్యార్థుల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై చైతన్యం కల్పించాలని సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లోని, ప్రముఖ రోడ్ల కూడళ్లు టోల్ ఫ్రీ నంబర్ 1908 ప్రదర్శించాలన్నారు. పోలీస్,విద్య, మెడికల్, అధికారులతో ప్రత్యేక బృందంగా ఏర్పాటుచేసి పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు పై విస్తృత అవగాహనకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డిసిపి ఈస్ట్ జోన్ అంకిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం,నాటు సారా అమ్మకాలు,రవాణాపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు జరగకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు జిల్లాలో 23 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డి ఎం హెచ్ ఓ.సాంబశివ రావు, జిల్లా సంక్షేమ అధికారి రాజామణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్,డి ఎస్ పి సైదులు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఏసీపీలు కిరణ్ కుమార్,రవీందర్,రవాణా, పోలీస్,డ్రగ్స్,అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి, 24 మార్చి,తరంగాలు:** ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆధనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు వరంగల్ సత్యపల్ రెడ్డి,నర్సంపేట ఉమరాణి లతో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై మొత్తం 85 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా వాణిలో అధిక మొత్తంలో రెవెన్యూ శాఖ ,కలెక్టరేట్ కి సంబందించిన దరఖాస్తులు వచ్చాయి అవి రెవెన్యూ శాఖకు 20 కలెక్టరేట్ పరిపాలన విభాగం కి 14 రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించడమైనది.సీఎం ప్రజావాణిలో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు,విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు.మార్చి 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు నిర్వహించ నున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారుల సంఘం మేళలో సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు వివిధ శాఖల వారీగా 974 రాగా వాటిలో 65 మాత్రమే పరిష్కరించడం జరిగిందని మిగతా దరఖాస్తులను పరిష్కరించే విలున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పరిష్కరించుటకూ వీలు లేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించ బడదో దరఖాస్తు దారుడికి వివరించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహాశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇస్తే తప్పేంటి...?

**-బీజేపీ మత రాజకీయాలు మానుకోవాలి**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు**



**పర్వతగిరి,24మార్చి,తరంగాలు:** రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇస్తే తప్పేంటని, బీజేపీ నాయకులు మత రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు హితవు పలికారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనిల్ రావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలనే ఉద్దేశ్యంతో గుళ్ళు కడితే బిచ్చగాళ్ళు అవుతారు బడులు కడితే విద్యావంతులు అవుతారని గతంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడిన సందర్భాన్ని వక్రీకరిస్తూ రాజకీయ రంగు పులిమి బీజేపీ నాయకులు ఎన్నో ఆరోపణలు చేశారని ప్రస్తుతం ఇఫ్తార్ విందు ఇచ్చిన కూడా అలాగే మత రాజకీయాలు చేస్తున్నారని,బీజేపీ నాయకులు ఇలాంటి చిల్లర మాటలు మానుకోవాలని హెచ్చరించారు.ఇకనైనా బీజేపీ హిందుత్వాన్ని అడ్డుపెట్టుకొని మత రాజకీయాలు,కుల రాజకీయాలు,కుళ్ళు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజల్లో విశ్వాసముంటే నాయకుడిగా గెలిపిస్తారు మతాన్ని కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాల్సిన అవసరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు లేదని ఒక ఉన్నతమైన స్థాయిలో ఐపీఎస్ అధికారిగా ఎంతోమందికి కులాలను మతాలను చూడకుండా న్యాయం చేసిన వ్యక్తి అని అన్నారు. గిరిజన కులస్తులు తీజ్ పండుగలు చేసుకుంటే పాల్గొన్నారని,ముదిరాజులు పెద్దమ్మ,గంగమ్మ పండుగలకు,గౌడ కులస్తులకు కాటమయ్యలు,క్రిస్మస్ పండుగ వస్తే ప్రతి ఒక్క చర్చికి,రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు వ్యక్తిగతంగా ఆర్థికంగా శుభాకాంక్షలు ఇఫ్తార్ విందులను ఇస్తూ కుల మతాలకు అతీతంగా ఆదర్శంగా ఉండే వ్యక్తిని అగౌరవంగా మాట్లాడడం కించపరచడం సరికాదని అన్నారు బీజేపీ ఆధ్వర్యంలో ఒక ఇఫ్తార్ విందునైన ఏర్పాటు చేసిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. భారతదేశం మతాలకు, సాంప్రదాయాలకు, సంస్కృతికి పుట్టిన ఇల్లులాంటిదని, భిన్నత్వంలో ఏకత్వంగా సాంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాల్సిన మనం ఇంకా మతాలను, కులాలను రెచ్చగొడుతూ కుటిల రాజకీయాలకు పాల్పడుతూ మతాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించొద్దని అన్నారు.ఇక ఓటర్ల విషయానికొస్తే మతాలను కులాలను రెచ్చగొట్టే పార్టీలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజానీకం పట్టం కట్టారని అది గుర్తెరిగి మాట్లాడాలని ఓట్ల కోసం ఓటు బ్యాంకు కోసం మతాల మధ్య చిచ్చు పెట్టాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి కానీ స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు కు గాని లేదని అన్నారు.ఇక స్థానిక ఎలక్షన్ల విషయానికొస్తే ఓటర్లు చైతన్యవంతులని హిందూ,ముస్లిం, క్రిస్టియన్ అంతా ఒక్కటే అని నిరూపిస్తారని బీజేపీ దాని షాడో పార్టీ బీఆర్ఎస్ ఎన్ని నాటకాలు ఆడినా ఎన్ని కుళ్ళు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నగార మోగించడం ఖాయమని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల అంగన్వాడీ సెంటర్లో స్వపరిపాలన దినోత్సవం

**ఆలేరు ఆర్సీ, మార్చి మార్చి24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం పల్లెర్ల గ్రామం సోమవారం రోజున అంగన్వాడి సెంటర్ 3లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.చిన్నపిల్లలు ఒక్కరోజు ఉపాధ్యాయుల వేషధారణలో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మేడి మాధవి, అంగన్వాడీ హెల్పర్ ఎల్లమ్మ, చిన్న పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.





## దొంతి ఆయుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్**



**చెన్నారావుపేట,మార్చి 24, (తరంగాలు):** దొంతి ఆయుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మండల,గ్రామాల కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ,ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులకు ఆయా గ్రామాల కాంగ్రెస్ అద్యక్షులకు, యువజన కాంగ్రెస్,మహిళ కాంగ్రెస్, ఎస్సి, ఎస్టీ,బీసీ, మైనార్టీ సెల్ అనుబంధ సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రియతమ నేత నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి తనయుడు,యువ నాయకుడు దొంతి ఆయుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరుపబడును.కావున నాయకులు,కార్యకర్తలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## దశదిన కర్మ కు హాజరైన పెద్ది



**నర్సంపేట మార్చి 24 తరంగాలు :** దుగ్గొండి మండలం కేశవపురం టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొంతల సాయికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా సాయికుమార్ దశదినకర్మ సోమవారం జరగగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై సాయికుమార్ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని పెద్ది భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ కేశవపురం మాజీ సర్పంచ్ వైనాల మురళి పొగాకు బాలకృష్ణ తడిగొప్పుల మల్లేష్ మోడెం విద్యాసాగర్ అంబీరు రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ...

**ప్రధాన ఉపాధ్యాయులు బండారి నరేందర్**



**కేసముద్రం, మార్చి 24,( తరంగాలు)** కేసముద్రం మండలంలోని సోమవారం కల్వల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్ బి ఎస్ కె ఆధ్వర్యంలో కళ్లద్దాలను పంపిణీ చేశారు. గత నెలలో పాఠశాలలో నిర్వహించిన క్యాంపులో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, దృష్టిలోపం ఉన్నవారికి సోమవారం కళ్లద్దాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి నరేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె మెడికల్ ఆఫీసర్ డా.శివరాం, ఎఎన్ఎం లు సుమలత, హేమలత, ఆశా కార్యకర్త నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య కళా సంస్థ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం

**ఈనెల 26 న అల్ఫోర్స్ హై స్కూల్ లో వేడుకలు**

**ముఖ్య అతిధులుగా హాజరుకానున్న ఈగ మల్లేశం**

**వర్ధన్నపేట ప్రతినిధి,24మార్చి,తరంగాలు:** చైతన్య కళా సంస్థ ఆధ్వర్యంలో ఇటీవలే నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 26 న బహుమతులను ప్రదానం చేయనున్నట్లు సంస్థ కన్వీనర్ వల్లందాసు లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పర్యావరణ పరిరక్షణ అనే అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వర్ధన్నపేట మండల కేంద్రంలోని అల్ఫోర్స్ హై స్కూల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరు కానున్నారని తెలిపారు.అదేవిదంగా వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్,మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్,వర్ధన్నపేట ఎస్.హెచ్.ఓ భూక్యా చందర్,డాక్టర్ భరత్,స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వర్ధన్నపేట బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్ లు హాజరవుతారని పేర్కొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# చింతచెట్టు పై నుండి పడి వ్యక్తి దుర్మరణం



**వర్దన్నపేట ప్రతినిధి,24మార్చి,తరంగాలు:** చింతచెట్టు పై నుండి కాలు జారి కింద పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందారు.వర్ధన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్దన్నపేట పట్టణంలోని ఐదవ వార్డు నీలగిరి స్వామి తండాకు చెందిన నేతావత్ నిమ్మ (35) నేతావత్ విజయ,నేతావత్ కల్పన,నేతావత్ స్వర్ణ, మరియు4) నేతావత్ బుజ్జిలు కలిసి సోమవారం ఉదయం వర్దన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఎండి.కతీజ బేగం ఇంటి వద్దకు వెళ్లి వారి ఇంటి ముందున్న చింత చెట్టుకు గల చింతకాయ తెంపుతామని తెలిపి ఇంటి యజమానికి సగం, తమకు సగం అని మాట్లాడుకొని చింతకాయ దులుపుతున్నారు.ఈ క్రమంలో మృతుడు నిమ్మ చెట్టు ఎక్కి తెంపుతుండగా 3:20 గంటలకు చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడగా తలకు తీవ్ర గాయమై అక్కడే మరణించాడని మృతుని భార్య నేతావత్ శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చందర్ పేర్కొన్నారు.న్నారు.

# యాకయ్య చిత్రపటానికి చిలువేరు సమ్మయ్య గౌడ్ నివాళి

**బాధిత కుటుంబానికి 75 కిలోల బియ్యం అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్**

**కేసముద్రం,మార్చి 24, (తరంగాలు):** బాధిత కుటుంబ సభ్యులను సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ పరామర్శించి, 75 కేళ్ళ బియ్యం అందజేశారు.కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం చైతన్య నగర్ కాలనీకి చెందిన పందుల యాకయ్య ఇటీవల అకాల మరణం చెందారు. సోమవారం యాకయ్య దశదినకర్మ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని యాకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేయడం తోపాటు 75 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబ సభ్యులకు సమ్మె గౌడ్ అందజేసి,అన్ని విధాల మా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు



కత్తెరసాల శ్రీనివాస్,కీర్తి సుధాకర్, కొమ్ము వెంకన్న, కొమ్ము రాహుల్, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్, బిర్రు సాంబయ్య ,పందుల సారయ్య,పెండెల లక్ష్మణ్,సునీల్, పెండెల రవి,ప్రకాష్, నిఖిల్అ ,కళ్యాణ్ ,దిలీప్, భరత్,శశి, మధు, సంతోష్,సారయ్య, ఏసుమని,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వర్దన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాలి

**అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేటప్రతినిధి,24మార్చి, తరంగాలు:** వర్దన్నపేట మున్సిపాలిటీలో విలీనం అయిన 13 తండాలను గ్రామపంచాయతీగా మార్చాలని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీలో విలీనం అయిన 13 తండాలలోని గిరిజన ప్రజలు నిత్యం తన కార్యాలయం చుట్టూ తిరుగుతూ వినతిపత్రం అందిస్తున్నారని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం తండాలను మున్సిపాలిటీగా చేసిందని, తండావాసులు తను గెలిచిన నాటి నుంచి మాకు గ్రామపంచాయతీగా చేయాలని వినతి పత్రాలు అందజేయగా పలుమార్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, వరంగల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.దీనిపైన మంత్రి స్పందించి త్వరలోనే వారిని మున్సిపాలిటీ నుంచి గ్రామపంచాయతీగా మార్చి వారి సమస్యను పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా మంత్రిని కోరారు.

# ప్రతి జర్నలిస్టు కుటుంబం హెల్త్ కార్డులు పొందాలి

**-హెల్త్ కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించిన టియుడబ్ల్యు జే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**
**-ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు ప్రత్యేక క్యాంపు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 24 తరంగాలు ఖమ్మం :** ప్రతి జర్నలిస్టు కుటుంబం తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి.జె.ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... కంటికి నిద్ర లేకుండా రాత్రింబవళ్లు విధి నిర్వహణలో ఉంటూ,ఊరుకుల పరుకుల జీవితంలో ఉంటున్న జర్నలిస్టులు తప్పకుండా హెల్త్ కార్డు కలిగి ఉండాలని సూచించారు.ఎవరో వస్తారు...మరెవరో ఆదుకుంటారో ఆదుకుంటారని వారికోసం ఎదురు చూస్తే ప్రయోజనం ఉండదని,మనకున్న అవకాశాలను




సద్వినియోగం చేసుకోవాలని,ఐదు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా ఈ కార్డు ద్వారా పొందవచ్చని, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మూడు రోజులపాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డుల జారీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సెంటర్ వద్ద ఆధార్ కార్డు నెంబర్,దానికి అనుసంధానం అయి ఉన్న ఫోన్ నెంబర్ ఓటిపి చెప్పి వెంటనే హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సంక్షేమం వారి శ్రేయసే ముఖ్యమని అటువంటి కార్యక్రమాలను తమ టీజెఎఫ్ యూనియన్ నిరంతరం ముందు ఉండి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీజెఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి,ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుద్దేటి రమేష్ బాబు,కొరకొప్పుల రాంబాబు,కోశాధికారి బిక్కీ గోపి,యూనియన్ నాయకులు అంతోటి శ్రీనివాస్,కె.గోవింద్,ఉల్లోజి రమేష్,రోషి రెడ్డి,ఎస్ డి న్యూస్ యాదగిరి,పిసి డబ్ల్యు నరేష్,జీకే న్యూస్ నరేష్,కంప్యూటర్ టెక్నికల్ ఇంచార్జ్ వెంకట్,అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన తొర్రూరు మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి











**తొర్రూరు,24మార్చి,తరంగాలు:** ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాలను తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి పరామర్శించారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాలను తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇటీవలే ప్రమాదానికి గురైన తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన 18 కుటుంబాలకు 3 కుటుంబాలను చర్లపాలెం గ్రామంలో పరామర్శించి 15 కుటుంబాలను మహబూబాబాద్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి మనో ధైర్యం కల్పించారు.ఆయన మండల నాయకులు తొర్రూరు పట్టణ నాయకులు,చర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ చెర్లపాలెం గ్రామ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు, నాయకులు ,ముఖ్య కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను రక్షించుకుందాం





**-తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపుశ్రీధర్**

**కేసముద్రం,మార్చి 24, (తరంగాలు)**
కేసముద్రం అగ్రికల్చర్ కార్యాలయం ముందు దడువాయి, హమాలీ, కూలీ,కార్మికులు ధర్నా కార్యక్రమం ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మిట్టగడుపుల వెంకన్న,అధ్యక్షతన జరిగిన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ మాట్లాడుతూ కేసముద్రం మార్కెట్ కు ఈనం మార్కెట్ గా ప్రధాన మంత్రి ఎక్సలెన్సీ అవార్డు పొందిన మార్కెట్కు నేడు కార్మికులకు రోజు రోజుకు పని లేకుండా పోతున్నందున ఈ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా కేసముద్రంలో మార్కెట్ ఉన్నప్పటికీ లైసెన్సు కలిగిన వ్యాపారులు మార్కెట్లో కొనుగోలు చేయకుండా చేస్తూ మార్కెట్లో ఖరీదు నిలిపివేసినప్పటికీ మార్కెట్ పాలక మండలి చర్యలు తీసుకోకపోవడం తో మార్కెట్ను నమ్ముకుని బ్రతుకుతున్నటువంటి హమాలీ కూలీ దడువాయి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, మార్కెట్ గేట్లు తీసి అక్కడ సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని,మార్కెట్కు సరుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెట్ అధికారులను కోరారు.సీజనల్గా వచ్చేటువంటి సరుకులను కూడా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే హమాలీ కార్మికులతో తక్కువ వేతనాలు ఇచ్చి పని చేయించుకుంటూ స్థానిక కార్మికులకు పని లేకుండా పోతుందని ఇప్పటికైనా మార్కెట్ పాలక మండలి చర్యలు తీసుకొని మార్కెట్లో ఖరీదయ్యే విధంగా ఈ మార్కెట్ ను రక్షించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే ఈ యొక్క మార్కెట్ రైతులకు ఉపయోగపడకుండా ఆట స్థలాలుగా మారే అవకాశం ఉందని అన్నారు.వే బ్రిడ్జిల వద్ద కూడా తూకంలో మోసాలు జరుగుతున్నాయని,పత్రికల్లో వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకున్నటువంటి పరిస్థితి వే బ్రిడ్జిల కారణంగా ఉన్నటువంటి ఇరుకు రోడ్లపై వెహికల్స్ ఆగి ట్రాఫిక్ ప్రాబ్లం కూడా ఏర్పడుతున్నందున తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దడువ యూనియన్ నాయకులు మంగిలాల్, సింగిరెడ్డి కృష్ణ, నాగేంద్రబాబు, బేతి రాజు, మోటపోతుల శ్రీను,హమాలీ యూనియన్ నాయకులు బండి రాజు, ఎస్ కే జిలాని, ప్రవీణ్, సంజీవ, కాసుసూరయ్య, యాకయ్య, కూలి యూనియన్ నాయకులు సకినాల ఐలయ్య,రాధక్క, అంతు తార, సాంబ లక్ష్మి, నీల,ఏమి, జాటోత్ మంజుల, పిన్నోజు విజయ, బాదావత్ కవిత, బోడ తార, బులీ, బీహార్ కార్మికులు చందన్ కుమార్ యాదవ్, సోహన్ యాదవ్, జోగేంద్ర యాదవ్, నీరజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# బొక్కలగూడెం ఇకనుండి వెంకట్రావు పల్లి గ్రామం

**-పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు**



**వర్ధన్నపేట ప్రతినిధి,24మార్చి, తరంగాలు:**
బొక్కలగూడెం గ్రామం పేరు ఇకనుండి వెంకట్రావుపల్లి గ్రామంగా మార్పు చేసింది రాష్ట్ర ప్రభుత్వం.వర్దన్నపేట మండల పరిధిలోని బొక్కలగూడెం గ్రామ పేరును మార్చాలని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి గ్రామ పేరును వెంకట్రావుపల్లె గా మార్చినందుకు మంత్రికి ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీ సాక్షిగా ధన్యవాదాలు తెలిపారు.గ్రామం పేరును మార్చుతూ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడంతో గ్రామస్థులు ఎమ్మెల్యే నాగరాజు,మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా ఐనవోలు మండల పరిధిలోని ఒంటిమామిడిపల్లి గ్రామ పంచాయతీ రెవెన్యూ గ్రామంగా మార్చాలని అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే నాగరాజు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు.

# ఆత్మకూరు ఎం లో నూతన హెూటల్ ప్రారంభం

**ప్రారంభించిన పల్లెర్ల తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి**







**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భువనగిరి-మోత్కూరు ప్రధాన రహదారి ప్రక్కన పల్లెర్ల గ్రామానికి చెందిన దండు శశికుమార్ నూతనంగా పెట్టిన రేణుక ఎల్లమ్మ తల్లి హెూటల్ ను పల్లెర్ల గ్రామ తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబోజు నాగయ్య, బండి మల్లయ్య, మంగ శ్రీనివాస్ ,మేడి శ్రీనివాస్,మేడి స్వామి మౌర్య, సంఘపాక నవీన్, వస్తుపుల హరికిషన్, కొమ్ము అజయ్,ఏడ్ల హరికృష్ణ, హాఫిజ్,భానుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా వడ్డెరల జీవితాలు మారలేదు

**తరంగాలు కుత్బుల్లాపూర్**
రాష్టంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మారని వడ్డెర జీవితాలు సోమవారం కొంపల్లి ప్రాంతంలోని రాష్ట్ర కార్యాలయంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి భారతీయ వడ్డెర సేవ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ మౌర్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ రాష్ట్రంలో వడ్డెర్ల జన్మ హక్కు ఎస్టి కొరకు మనము ఎలా ముందుకు వెళ్లాలి ఈ వడ్డెర యొక్క ఉద్యమాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలని రిజర్వేషన్ కోసం ప్రసంగించారు.దేశంలో 18 రాష్ట్రాల్లో వడ్డెరులు రిజర్వేషన్లు పొందుతున్నారు.తెలుగు రాష్ట్రాల్లో బీసీలుగా వెనుకబడి పోయారని మరి ఆయా రాష్ట్రాల్లో రిజర్వేషన్ పొందిన మనము ఈ రాష్ట్రంలో కూడా మనకు రిజర్వేషన్ కావాలని ఆంధ్ర రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంవడ్డెరలను ఎస్టీలో జాబితాలో కలుపుదామని అధికారికంగా ప్రకటించడం జరిగిందన్నారు.అలాగే తెలంగాణ ప్రభుత్వం



వడ్డెరలను ఎస్టీలుగా గుర్తించి కమిషన్ వేయించి అసెంబ్లీలో బిల్లు తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లయితే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి యొక్క వడ్డెర్ల బిల్లు పాస్ అయ్యేవిధంగా చూస్తానని డాక్టర్ వెంకటేష్ మౌర్య తెలిపారు. ఇకపై నుండి రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఈ యొక్క కార్యచరణ ఉదృతం చేయాలని ఆదేశించారు.రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... ప్రతి జిల్లా తిరుగుతూ అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు జిల్లా సభలు ఏర్పాటు చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంపంగి ప్రభాకర్, రాష్ట్ర యువజన అధ్యక్షులు కొమ్మరాజుల శేఖర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దేరంగుల రూప మహేశ్వరి, జాతీయ నాయకులు మక్కల హనుమంతు, జిల్లా నాయకులు రాము, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రతిష్ట మహెూత్సవ ఆహ్వాన పత్రిక విడుదల

**-గుడి నిర్మాణం కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించిన పూజారి,వేద పండితులు భాస్కర చారి**

**పర్వతగిరి,24మార్చి,తరంగాలు:**
శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయం ప్రతిష్ట మహెూత్సవ ఆహ్వాన పత్రికను గుడి నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రతిష్ట పూజారి వేద పండితులు భాస్కర చారి విడుదల చేశారు.పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో నూతనంగా వడ్లకొండ గ్రామస్థుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ హనుమాన్ లక్ష్మణ,గణపతి, శివలింగ నందిశ్వర,నాగేంద్రస్వామి,నవగ్రహ, కీర్తిధ్వజ శిఖర కళాశ ప్రతిష్ట మహెూత్సవం ఏప్రిల్ 02 బుధవారం నుండి 04 శుక్రవారం వరకు జరుగు ఆహ్వానం పత్రిక ను నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆలయంలో ఆలయ నిర్మాణం కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను ఆలయ ప్రతిష్ట పూజారి వేద పండితులు విడుదల చేసారు.ఆలయ దేవాలయం ప్రతిష్ట, పూజారి వేద పండితులు బాష్కారచారి ప్రతిష్ట కార్యక్రమాల వివరాలు తెలుపుతూ శ్రీమత్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర మాస శుద్ధ సప్తమి శుక్రవారం సరియగు తేది. 02.04.2025 బుధవారం రోజున ఉదయం. 09.00 గంటల నుండి మంగళవాయిద్యములచే శ్రీ మహా గణధిపతి పూజ, వైదిక పుణ్యహవచనము,షోడా శామాతృక పూజలు, పంచాంగవ్య ప్రశాన యాగశాల ప్రవేశం, ద్వారాతోరణ పూజ స్తంభపూజ, ఆకాండ స్థాపన,అంకురార్పణ,ప్రధాన కళస్థాపన, ఏకశితి పదవాస్తు భైరవ హెూగిని,క్షేత్రపాల నవగ్రహ సర్వతో భద్ర మండల అవగాహన ప్రతిష్ట మూర్తుల అవగాహన ప్రతుష్టయాగరంభం వాస్తు హెూమధులు మహనీవేదన మంత్ర పుష్పములు తీర్థ ప్రసాద వితరణలు సాయంత్రం 5.00 గంటల నుండి పూజలు,జాలధి వాసము జరుపబడును.తేది. 03.04.2925 గురువారం రోజున ఉదయం 8.00 గంటల నుండి వేద పారాయణ ఉపనిషత్ పారాయణ,శ్రీ మహా గణపతి పూజ,వరుణ యనం, పంచామృతా,నవనీతది వాసములు,మూల మంత్రనుస్థాన వాహనంలు,ఉదయం.11.00 నుండి ప్రతిష్ట మూర్తుల ఊరేగింపు, గ్రామోత్సవం వైభవముగా జరుగుతుంది.తేదీ. 04.04.2025 న ఉదయం 07.42 నిముషాలకు మృగశిర నక్షత్రయుక్త మేష లగ్న సుముహూర్తంన శ్రీ సీతారామచంద్ర




స్వామి,పరివార దేవత యంత్ర విగ్రహ ప్రతిష్టపనలు చేయుటకు శుభం శ్రీ మాతదేవి ఉపసకులు కోటి దీపోస్తవప్రధాన ఆధ్వర్యులు చతుర్వతదిక ప్రతిష్ట చార్యులు శ్రీ శ్రీ శ్రీ రేవల్లి రాజు శర్మ కరకములచే యంత్ర స్థాపన జరుగునని ఆలయ ప్రతిష్ట పూజారి భాస్కరచారి తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్మాణం కమిటీ సభ్యులు ఆమడగాని రాజు యాదవ్ మాజీ సర్పంచ్,అత్తి రేవతి కుమార్ మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ వడ్లకొండలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రారంభ ఉత్సవాలలో ఆలయ నిర్మాణంనకు విరాళాలు ఇచ్చిన భక్తులు,గ్రామ ప్రజలు,మండల ప్రజలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమలో ఆలయ కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు, చందసాని సమ్మయ్య,జుట్టుకొండ రమేష్,కరిమిళ్ల దేవేందర్ రావు,జుట్టుకొండ రాజు,తక్కళ్లపెల్లి సంపత్ రావు,దాడి లింగయ్య,కరిమిళ్ల దుర్గారావు, దాడి సాదనందం,దాడి మురళి,దాడి వినయ్, కోదాటి కుమార్ రావు,అలుగునూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సేవారత్న ఉగాది పురస్కారం అవార్డులు

**అందుకున్న పసుపునూరి వీరేశం**



**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన పసుపునూరి వీరేశం చేసిన సమాజ సేవలను గుర్తించి సర్వేజనా సుఖినోభవంతు జాతీయ సంస్థ హైదరాబాద్ వారు ఆదివారం రోజున సుందరయ్య కళాభవనం నందు సేవారత్న మరియు ఉగాది పురస్కారం అవార్డులు అందచేసారు. ఈ అవార్డులు స్వీకరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డులు అందచేసిన సుఖినోభవంతు జాతీయ సంస్థ హైదరాబాద్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డులు అందుకున్న సందర్భంగా వారికి ఆలేరు మండల కాంగ్రెసు పార్టీ మైనార్టీ సేల్ మండల అధ్యక్షుడు ఎండీ బాబా, మిత్రులు, శ్రేయోభిలాషులు వీరేశంకి శుభాకాంక్షలు తెలియజేసారు.




# సూర్యాపేట రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు,24మార్చి,తరంగాలు:** సూర్యాపేట జిల్లాలోని బీబీగూడెం శివారులో నిన్న సాయంత్ర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తొర్రూరు మండలం కంటయ్యపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ (34),ఆయన భార్య రేణుక (28),కుమార్తె రిషిత (8) ల మరణం గ్రామాన్ని విషాదంలో ముంచింది.ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతికిలోనైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అసెంబ్లీ సమావేశాల మధ్యలోనే నేరుగా కంటయ్యపాలెం గ్రామానికి చేరుకున్నారు. మృతుల పార్థివ దేహాలను సందర్శించి,వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఒకే కుటుంబం ఇలా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో హృదయవిదారకమైన విషయం. వారి మరణం పట్ల నాకు ఎంతో బాధ కలిగింది.ఈ కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఏమి భర్తీ చేయలేం.వీరి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడతాం. బాధిత కుటుంబానికి తన ప్రఘాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలిచి,గ్రామ ప్రజలకు రోడ్డుప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలన్న సూచనలు చేశారు.గ్రామస్థులు కూడా ఎమ్మెల్యే స్పందనను అభినందిస్తూ,ఈ దుర్ఘటనకు బాధ్యత వహించినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సంఘటన గ్రామం మొత్తాన్ని కలచివేసిన విషాద ఘటనగా మారింది .యశస్విని రెడ్డి ప్రత్యక్షంగా వచ్చి కుటుంబాన్ని పరామర్శించడంతో వారికి కొంత భరోసా లభించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.





# ఆహారాన్ని వృధా చేయడం మహాపాపం

**ఇతర ప్రాణుల నోటి ముద్దను దూరం చేయకండి మహాత్ములారా!**



**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):** పది రూపాయలు(రూ:10.00ల) సొంత డబ్బులతో పానీపూరీ కొనుక్కొని తింటే ప్లేట్‌లోని నీళ్ళను కూడా వదలకుండా తాగుతారు.రూ,,10.00 లతో ఐస్‌క్రీం కొంటే చివరికి మూతకు వున్నది కూడా నాకుతారు. అలాంటిది మనము పెళ్ళి విందుకు, జన్మదిన వేడుకలకు ఇతర వేడుకలకు వెళ్ళిన తర్వాత, అక్కడ ఆహారాన్ని ఎందుకు వృధా చేస్తారు? దాని వల్ల మన హెూదా ఏమైనా పెరుగుతుందా ? ఒక్కొక్క ధాన్యపు గింజ ఆహారంగా మారడానికి, అది మన కడుపులోకి రావడానికి రైతుల శ్రమ, డబ్బు, కూలీల చెమట చుక్కలు ఉన్నాయనేది మనం మరవ కూడదు. మన కుటుంబాలలోనే మన తండ్రి, తల్లి తమ జీవితమంతా ఈ ఆహారం కోసం కష్టపడి ఉండవచ్చునుకదా. ప్రపంచంలో అన్నిటి కంటే పెద్ద బాధ “ఆకలి” ప్రతి సంవత్సరం కోట్లాదిమంది ఆహారం లేక ఆకలి చావులకు గురి అవుతున్నారు. కడుపులోకి ఎంత కావాలంటే అంతే తీసుకోవాలి.ఆకలిని తీర్చుకో, కానీ ఆహారం వృధా చేసి, ఇతర ప్రాణుల నోటి ముద్దను, దూరం చేయకండి. ఇంట్లో అయినా, బయట అయినా, ఆహారాన్ని వృధా చేయడం మహాపాపం.దయచేసి ఆహారాన్ని మాత్రం వృధా చేయకండి.భారతీయ మహానుభావులందరికి నా విజ్ఞప్తి. ఆహారాన్ని వృధా చేయరని బావిస్తూ మీ ఆత్మీయులు.

# సమస్యల సాధనకై మార్చి 27న జరిగే సీపీఎం పాద యాత్రను జయప్రదం చేయండి

**-జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**

**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సోమవారం రోజున ఆలేరు మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం సీనియర్ నాయకులు సత్య రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యల సాధనకై ఆలేరు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని అన్నారు. ఆలేరు నుండి శ్రీనివాసపురంకు వెళ్లే పాత జనగామ హైవే దారిలో గుండ్లగూడెం దగ్గర ఉన్నటువంటి రైల్వే గేటు దగ్గర అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటుచేసి నాలుగు గ్రామాల ప్రజల రవాణా ఇబ్బందులు తొలగించాలని, అలాగే పాత హైవే దారి పూర్తిగా గుంతల మాయమై అనేక ప్రమాదాలకు కారణం అవుతూ , ప్రయాణికులు మృత్యువాత పడిన పరిస్థితులు కూడా ఉన్నవి , అట్టి పాత హైవే దారిని పూర్తిగా బీటీ రోడ్డు వేసి మరమ్మతులు చేయాలని, అలాగే దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఆలేరు మండలానికి వచ్చే కాలువలను 2006లో త్రవ్విన, ఇంతవరకు అట్టి కాలువలలో నీరు ప్రవహించిన పరిస్థితి లేదు.అట్టి కాలువలలో దేవాదుల ద్వారా నీరు వదిలితే సోమవారం రోజు పటేల్ గూడెం, శ్రీనివాసపురం, కొలనుపాక గ్రామాలలో అత్యధిక వరి విస్తీర్ణం ఎండిపోకుండా ఉండేది. అందుకే అట్టి కాలువల లో దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని వదలాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అలాగే యాసంగి సీజన్లో ఎండిన వరి పంటకు ప్రతి ఎకరాకు 30,000/-ల నష్ట పరిహారాన్ని ఇవ్వాలని, ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని, నూతన పెన్షన్లు ఇవ్వాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, మండల కమిటీ సభ్యులు మిట్ట శంకరయ్య, అందే అంజయ్య, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, గ్యరా భాస్కర్, గ్యరా అశోక్, దండు ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.




# క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి

**వైద్యాధికారి సరోజ**

**చెన్నారావుపేట,మార్చి 24, తరంగాలు:** ప్రజల నిర్లక్ష్యంతో క్షయ వ్యాధి ప్రాణాంతకం అవుతుందని వైద్యాధికారి సరోజ అన్నారు. సోమవారం మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం కల్పిస్తూ వ్యాధి లక్షణాల గురించి వివరించారు.ఈ సందర్భంగా రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవటం మరియు బరువు తగ్గటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి తేమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు.వ్యాధి నిర్ధారణ అయిన వారు ప్రభుత్వం ఉచితంగా అందించే చికిత్స క్రమం తప్పకుండా తీసుకోవాలని మరియు వ్యాధి గ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన పథకం కింద ప్రతినెల వెయ్యిరూపాయలు పోషక ఆహారం తీసుకోవటానికి ఉపయోగించుకోవాలని అన్నారు. ఇట్టి భత్యం చికిత్స పూర్తి కాలం వరకు అందిస్తారని తెలియచేశారు. ఆ తరువాత క్షయ వ్యాధి అంతానికి అందరితో కలిసి పని చేస్తానని ప్రతిజ్ఞ చేసారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాలలో కూడా ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కీర్యా, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ ఎస్తేరు, హేమలత, ఫార్మసిస్ట్ లీలరాణి, వైద్య సిబ్బంది సురేందర్, మంజుల, రాణి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.








# శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

**జిల్లా ప్రజా పరిషత్ తాజామాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి**




**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవంలో స్వామి వారి కళ్యాణంకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ తాజామాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి. వీరితోపాటు మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి , ఆలయ చైర్మన్ బల్రామ్ , మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ , మాజీ సర్పంచులు శ్రీనివాస్ , నవీన్ గౌడ్ , పోషం రెడ్డి ,ఆంజనేయులు , శ్రీశైలం , భరత్ , శ్రీకాంత్, తదితరులు, పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)సంత వేలం



**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలో సంత వేలం వేయుటకు గాను తేదీ: 26-03-2025 లోపు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆత్మకూరు(ఎం)నందు వేలంపాటలో పాల్గొనుటకు గాను దరఖాస్తులు చేసుకోవలసినదిగా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి జె రాములు నాయక్ పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ ,బిల్ కలెక్టర్ సుదర్శన్, కారోబార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ఇది ప్రజాపాలన కాదు–నిర్బంధ పాలన–కాంగ్రెస్ అరాచక పాలన





–ఇండ్లను ఆన్లైన్ లో నమోదు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోకుండా మమ్మల్ని అరెస్టు చేయడమేమిటి? కేసులు పెట్టడమేమిటి?

–సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆఫీసు ముందు కూర్చొని ధర్నా చేస్తుంటే పోలీసు నిర్బంధాన్ని ఉపయోగించడం ఏమిటి అని, అరాచక పాలన చేయడమేమిటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం రోజున బీబీనగర్ ఎండిఓ ఆఫీస్ వద్ద ఆస్తిపన్ను చెల్లించిన ఇండ్ల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయని గ్రామపంచాయతీ కార్యదర్శి పైన చర్యలు తీసుకోవాలని శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుంటే పోలీసులు వచ్చి అరెస్టు చేయడం, కేసులు పెట్టడం వల్ల తప్పులు చేసిన అధికారులను వెనకేసుకొని రావడమే అవుతుందని అన్నారు.అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపైన నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, ముందస్తు అరెస్టులతో నియంత పాలన



కొనసాగిస్తున్నారని అన్నారు. పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేయాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శి అమలు చేయకుండా తీవ్రమైన తప్పిదాన్ని చేస్తున్న అతనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిఓ, డిపిఓలు ప్రభుత్వ పెద్దలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల కనుసన్నల్లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. బీబీనగర్ లోని విజిపి వెంచర్ లో గ్రామ పంచాయతీకి చెందిన నాలుగు ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులు విక్రయిస్తే పంచాయతీ అధికారులు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని అన్నారు. చర్యలు తీసుకోకపోతే అందులో మీ వాటా కూడా ఉందని అనుమానించాల్సి వస్తుందని తెలిపారు. పంచాయతీరాజ్ చట్టాన్ని బీబీనగర్ లో అమలు చేసే క్రమంలో ఎంపీఓ ఇచ్చిన రిపోర్టు అది తన వ్యక్తిగతమని, పంచాయతీరాజ్ చట్టాన్ని పక్కనపెట్టి ప్రభుత్వ పెద్దల ప్రలోభాలకు లోనై ఇచ్చినట్టుగా ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మాణం చేసుకున్న వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేశారని, మరి బీబీనగర్ లో ఏం అడ్డం వస్తుందో చెప్పాలని అన్నారు. చట్టాన్ని అమలు చేయకపోతే ఆ చైర్ లో కూర్చునే నైతికతను కోల్పోతారని అన్నారు. ప్రభుత్వం ఇండ్ల పట్టా సర్టిఫికెట్లు, ఇండ్లకు రుణాలు ఇచ్చినంత మాత్రాన అవి లబ్ధిదారుల సొంతం కాకుండా పోతాయా? ఎంపీఓ తన సొంత భూమి నుంచి ఇంటి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారా?భవిష్యత్తులో అమ్ముకునే ప్రమాదం ఉన్నదని ఎంపీఓ తన వ్యక్తిగత రిపోర్టు ఇవ్వడం ఎలా సరైందో జవాబు చెప్పాలన్నారు. కొన్ని సంవత్సరాలు ఉండి పోయే ఎంపీఓ పేదల సంక్షేమాన్ని విస్మరించి పెద్దలకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. పంచాయతీరాజ్ చట్టాన్ని బీబీనగర్ లో అమలు చేయకుండా అడ్డుపడుతున్న ఎంపీఓపై, ఆ పై అధికారుల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరుతున్నామన్నారు. ఇట్టి విషయంలో ఈ నెల 19న జిల్లా కలెక్టర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ లకు ఈనెల 20న పంచాయతీరాజ్ కమిషనర్ కు జి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు ఒవల్దాస్ సతీష్, శ్రవణ్, కోట శంకర్, పంజాల జంగయ్య, వెలువర్తి శ్రీకాంత్, కుమ్మరి రాజు, పొట్ట యాదమ్మ, సత్తయ్య, వెంకటయ్య, పూలమ్మ, ఊట్కూరి పున్నమ్మ, గంగమ్మ, యాదగిరి, ముత్యాలమ్మ, పొట్ట రమేష్, పల్లెపాటి ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సుగుణాకర్ తల్లి వర్ధంతి



**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సోమవారం రోజున యాదగిరిగుట్ట మాజీ ఎంపీటీసీ తంగెళ్లేపల్లు సుగుణాకర్ తల్లి వర్ధంతి సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఘనంగా నివాళులు అర్పించారు. వీరివెంటా మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇలియాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు నిత్యావసర కిట్ల పంపిణీ



**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు సామాజిక వేత్త, యువ నాయకులు మొహమ్మద్ ఇలియాజ్ సహకారంతో భువనగిరి పట్టణంలో తారక రామ్ నగర్ లో మహమ్మద్ మునీర్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల కిట్లను అందజేసేందుకు సహకరించిన మహమ్మద్ ఇలియాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తారకరామా నగర్ మైనార్టీ సోదరులు. వారు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మైనార్టీ సోదరులు,తదితరులు పాల్గొన్నారు.



# పన్నులు సకాలంలో చెల్లించి.. అభివృద్ధికి సహకరించండి

–ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

–వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్

**వర్ధన్నపేట ప్రతినిధి,24మార్చి,తరంగాలు:** పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్ కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున




ఇంటి పన్ను,వృత్తి వ్యాపార లైసెన్స్ లు,నల్లా బిల్లులు వెంటనే చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఇంకా చాలా మంది పన్నులు చెల్లించాలని, ఈ పన్నులు చెల్లించని వారిపై మున్సిపల్ చట్టం 2019 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి 25 శాతం రిబెట్ ఇచ్చే అవకాశం ఈ నెల 31న ముగిస్తుందన్నారు. అలాగే ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్ యజమానులు ఈనెల 31 లోగా చెల్లించి ప్రభుత్వం అందించే రాయితీని పొందాలని అన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్లాట్లను క్రమబద్దీ కరించుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు

అధిక సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు, సీనియర్ నాయకులు

**మార్చి 24(తరంగాలు): పటాన్చెరు ప్రతినిధి** మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కులం మతం ప్రాంతాలకు అతీతంగా పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా మసీదులు, అశీర?నాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందులు



ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వక్త, బ్రదర్ షఫీ పరమత సహనంపై ప్రత్యేకంగా బోధనలు చేశారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని,కష్టనష్టాలలో ఒకరికొకరు అండగా నిలవాలని కోరారు. ప్రపంచంలోనే భారతదేశం విభిన్నమైనదని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన వరంగల్ ఏసిపి నంది రామ్ నాయక్

పండగలు సమీపిస్తున్న వేళ నగరంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీస్ శాఖ



**వరంగల్ ప్రతినిధి,24మార్చి,తరంగాలు:** వరంగల్ ఏసిపి నంది రామ్ నాయక్ రౌడీ షీటర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పండగలు సమీపిస్తున్న వేళ నగరంలో శాంతి భద్రతలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా సోమవారం నగరంలోని రౌడీషీటర్స్ కు ఏసిపి నందిరాం నాయక్ కౌన్సిలింగ్ నిర్వహించారు. రంజాన్ ,ఉగాది, శ్రీరామనవమి పండుగలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు ఏలాంటి భంగం కలిగించే విధంగా ఎవరు వ్యవహరించిన చర్యలు కట్టిన తరంగా ఉంటాయని ఏసీపీ నంది రాం నాయక్ హెచ్చరించారు. ముఖ్యంగా రౌడీ షీటర్స్ సత్ర్పవర్తనతో ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ఉండాలని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ సిఐ టీ గోపి, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్లినిక్ రూమ్ లో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి


–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


–కలెక్టరేట్ లోని హెల్త్ క్లినిక్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం జిల్లా బ్యూరో మార్చి/24(తరంగాలు) ఖమ్మం :** ఉద్యోగులు,కలెక్టరేట్ కు వచ్చే పౌరుల కోసం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఉద్యోగులు,కలెక్టరేట్ కు వచ్చే పౌరుల కోసం ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ రూమ్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... హెల్త్ క్లినిక్ రూమ్ ను కాంతివంతంగా,అనువుగా ఉండే విధంగా చూడాలని అన్నారు. క్లినిక్ రూమ్ నందు ఒక మహిళా డాక్టర్ విధులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. క్లినిక్ రూమ్ లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని,క్లినిక్ రూమ్ లో అవసరమైన సెల్ఫ్ లు,కుర్చీలు,ఇతర సామాగ్రి కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపాధి కోసం ఇంటర్వ్యూ





ప్రతికా ప్రకటన

తేది. 24.03.2025 న మండల ప్రజా పరిషత్తు కార్యాలయములో మండలములోని దివ్యాగులకు కిరాణము మరియు సెల్ ఫోన్, బర్రెలు లోను మంజూరు కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించడము జరిగినది.

మొత్తము (43) మందికి ఇంటర్వ్యూలు నిర్వహించడము జరిగినది. ఇందులో (3) గురు లబ్ధిదారులను ఎంపిక చేసి యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రతిపాదనలు పంపడము జరిగినది. ఇట్టి కార్యక్రమములో శ్రీ జె. రాములునాయక్, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి మరియు శ్రీమతి జోత్స ఐ.సి.డి.యస్. సూపర్‌వైజర్ గారు శ్రీ ఎ. లోకేశ్వర్ రెడ్డి పర్యవేక్షకులు పాల్గొనడము జరిగినది.

Mandal Parishad Devpt. Officer
Mandal Praja Parishad, Athmakur(M)
Dist: Yadadri Bhuvanagiri, Telangana-508111

**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని దివ్యాంగులకు ఉపాధి కల్పనలో భాగంగా కిరాణము మరియు సేల్ ఫోను, బర్రెలు లోను మంజూరు కోరకు ఇంటర్వ్యూ నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలో 43 మంది పాల్గొన్నారు. అందులో నుంచి (3) ముగ్గురిని ఎంపిక చేసి యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జే రాములు నాయక్, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఏ లోకేశ్వర్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోత్స్న పాల్గొన్నారు.

## శ్యామల రమేష్ కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి మిత్రులు



**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన శ్యామల రమేష్ సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా మృతుడు శ్యామల రమేష్ పదో తరగతి స్నేహితులు 2005-2006 బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు(ఎం)వారు 56,500 /-రూపాయలు నగదు ఆర్థిక సహాయాన్ని అందచేసి ప్రగాఢ సానుబూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ మహేష్ , పి శేఖర్ , ఆర్ శ్రీశైలం,ఎ సతీష్ , టి వెంకటేష్ , ఎం మహేష్ , జి వెంకటేష్ , పి రవీందర్ రెడ్డి ,కె ఆంజనేయులు , ఎన్ నరేష్ , వై మహేష్ , ఎస్ బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం రోజు నిర్వహించిన అసెంబ్లీలో రేషన్ డీలర్ల సమస్యల పై , గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం పై,అదేవిధంగా పలు కాల్వల మరమ్మతులు పైన మాట్లాడారు .తాగు,సాగు,నీటికోసం గంధమల్ల నిర్మాణం పనులు త్వరితగతిన ప్రారంభించాలి. అసెంబ్లీలో



ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రసాగింస్తూ ఆలేరునియోజకవర్గం అత్యంత వెనుకబడిన కరువు పీడిత ప్రాంతం.ఇక్కడ ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక అందరూ వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తారనీ అన్నారు. సాగునీటికి తాగునీటికి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో తలాపునే ఉన్న తపాసు పల్లి , నవాబుపేట రిజర్వాయర్ నుండి రాజపేట,గుండాల మండలాలకు శాశ్వత ప్రతిపాదికన నీటి కేటాయింపు చేసి కాలువలకు మరమ్మతులు చేసి సాగునీరు అందించాలని కోరారు. ఆలేరు నియోజకవర్గానికి వరప్రదయిని అయిన గంధమల్ల రిజర్వాయర్ కు ఈ ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి రిజర్వాయర్ ను తొందరగా పూర్తి చేయాలని కోరారు. రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి.ఎలక్షన్స్ ముందు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లకు హామీ ఇచ్చిన విధంగా ప్రతి డీలర్కు 5000 రూపాయల వేతనము, క్వింటాలుకు 300 కమిషన్ ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లిస్తామని మాట ఇవ్వడం జరిగింది. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వారికి ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

# ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి





**-జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**
**-గడిచిన సంవత్సర కాలంలో వివిధ కేసుల్లో ఒకరికి ఉరి శిక్ష, 17 మందికి జీవిత ఖైదు**
**-నిందితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, సి.డి.ఓలకు ప్రశంసా పత్రాలు.**

**నల్గొండ ఆర్సి మార్చి 24,తరంగాలు:**
కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా యస్.పి అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లకి ఏర్పాటు చేసిన అభినందన సభ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కేసుల్లో నిందితులకు దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని అన్నారు. కోర్టు



అధికారులు, ప్రాసిక్యూటర్ల సమన్వయంతో న్యాయ సలహాలు ఆడిగి పని చేయలని అన్నారు. కేసు తుది దశలో సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. గడిసిన సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా వివిధ కేసులలో ఒక్కరికీ ఉరిశిక్ష పడగా 17 మందికి జీవిత ఖైదు విధించడం అభినందనీయం అని అన్నారు.ఈ సందర్భంగా నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన ప్రాసిక్యూటర్ లకు మరియు కోర్టు డ్యూటీ అధికారులకు జిల్లా యస్.పి అభిందినందించి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీవాణి, అఖిల, వెంకటేశ్వర్లు, జవహర్ లాల్, రంజిత్ కుమార్, డిసిఆర్బి సిఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు జంపాల దశరథను పరామర్శించిన

**తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు జంపాల ధశరథ ఆరోగ్యం క్షీణించి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. సోమవారం రోజు యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు మాజీ సర్పంచ్ జంపాల దశరథని పరామర్శించడం జరిగింది.దశరథ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని డాక్టర్లతో మాట్లాడి మంచి వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని మాట్లాడిన మాజీ ప్రభుత్వ విప్ తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

## రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదు

**-టీపీసీసీ గీతసెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి,24మార్చి, తరంగాలు:**
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు అధికారం పోతే గాని రైతులు గుర్తుకు రాలేదని రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదని టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ విమర్శించారు.రైతులకు నీళ్లు రావడం లేదంటూ ఎర్రబెల్లి దయాకర్ రావు ముసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు .అధికారంలో ఉండగా ఎర్రబెల్లి దయాకర్ రావుకు రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.ప్రజల్లో ఉనికి కోల్పోయిన దయాకర్ రావు నీళ్ల రాజకీయం చేస్తూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని తెలిపారు. వరంగల్ జిల్లా రైతులు చైతన్యవంతులని ఎర్రబెల్లి దయాకర్ రావు మాయమాటల్లో రైతులు పడవద్దు అన్నారు.రైతుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని తెలిపారు.సకాలంలో రైతులకు నీళ్లు అందుతాయని దయాకర్ రావు రైతులను రెచ్చగొట్టే చర్యలను నీళ్ల రాజకీయాలు మానుకోవాలని వెంకట రమేష్ గౌడ్ హితవు పలికారు.

# ప్రపంచ క్షయ నియంత్రణ దినోత్సవం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మర్చి.24 తరంగాలు:**
ప్రపంచ క్షయనియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐడిఓసీ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ మురళిధర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతక అంటు వ్యాధి అయిన క్షయవ్యాధి (టి.బి)ని అంతం చేయాల్సిన ఆవశ్యకతను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం మార్చి 24ని ప్రపంచ టిబి దినోత్సవంగా పాటిస్తామని, టీబి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని నాశనం చేస్తూనే ఉందని, ఇది తీవ్రమైన ఆరోగ్య, సామాజిక మరియు ఆర్థిక పరిణామాలను కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నినాధం "అవును! మనం టిబి ని అంతం చేయగలం కట్టుబడి, పెట్టుబడి పెట్టండి, పంపిణీ చేయండి". ఇధి ఔషధ-నిరోధక టిబి పెరుగుతున్న ముప్పును ఎదుర్కోవడంతో సహా టిబి ని అంతం చేయడానికి స్థానిక, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న ప్రయత్నాలను ప్రతిబింబించడానికి మరియు బలమైన నిబద్ధతను ప్రోత్సహించడానికి అవకాశాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.మన మహబూబాబాద్ జిల్లాలో 1019 కేసులను ప్రభుత్వ రంగంలో, 268 కేసులనుప్రైవేట్ రంగం లో గుర్తించిన వాటికి చికిత్స అందిస్తున్నామని, దీని కొరకై అత్యంత అదునాతన పరికరాలైన సిబినాట్ మరియు ట్రూనాట్ ద్వారా నిరాధారణ చేస్తున్నామని తెలిపారు.ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పంచాయతీ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో క్షయ వ్యాధి పైన అవగహన కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను కూడా గ్రామీణ ప్రజలకు తెలియచేయాలని అన్నారు.క్షయ నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ టిబి అనేది ప్రధానంగా మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ వల్ల కలిగే అంటువ్యాధి గాలి ద్వారా వచ్చే వ్యాధని, ఇది తరచుగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని, ఊపిరితిత్తుల ఊపిరితిత్తుల టిబి ఉన్నవారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు లేదా ఉమ్మివేసినప్పుడు టిబి గాలి ద్వారా వ్యాపిస్తుందని ఒక వ్యక్తి వ్యాధి బారిన పడటానికి కొన్ని సూక్ష్మక్రిములను మాత్రమే పీల్చిన కూడా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా వున్న వారికి వ్యాపిస్తుందని తెలిపారు.. అంతే కాకుండా నిక్షయ్ పోషన్ యోజన కార్యక్రమము ద్వారా టిబి వ్యాధి గ్రస్తులకు చికిత్స పూర్తి అయ్యే వరకు ప్రతినెల 1000 రూపాయలను నవంబర్ 2024 నుండి బలవర్ధక ఆహారం తీసుకోవడానికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ ప్రమీల డిప్యూటీ డిఏహెచ్ఓ,డాక్టర్ విజయ్ కుమార్ శ్రవణ్ కుమార్ జిల్లా మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, టీవీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్, డిపిఓ ఎన్హెచ్ఎం నీలోహన, ఏస్ టి యాల్ ఏస్,లు, ఎన్ హెచ్ ఎం సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి





**-మండల ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలు తనిఖీ చేయాలి.**
**-ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.**
**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 24 తరంగాలు:** సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో , (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. సిరోలు మండలం సీట్ల తండాకు చెందిన ఆంగోతు లచ్చు, వ్యవసాయ పెట్టుబడి సహాయం రైతు భరోసా డబ్బులు ఇప్పించగలరని దరఖాస్తు చేశారు. గార్ల మండలం పోచారం గ్రామానికి చెందిన మరికంటి రామయ్య, తాను ఆర్థికంగా చాలా నష్టపోయానని ప్రభుత్వపరంగా ఆదుకోవాల్సిందిగా దరఖాస్తు చేశారు.తొర్రూరు మండలం నాంచారి మదూరు గ్రామానికి చెందిన బండారి వెంకటమల్లు, తన తండ్రి యొక్క ఆస్తినీ తన పేరు మీదికి మార్పిడి చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగూడ మండలం చింతగట్టు తండా, రైతు గూడెం గ్రామంకు చెందిన కుమార్ , నవీన్



తదితరులు కొత్తగూడ నుండి రైతుగూడెంకు రోడ్డు , చింతగట్టు తండా గ్రామాలకు వంతెన నిర్మాణము రోడ్డు సౌకర్యాలు కల్పించుటకు దరఖాస్తు చేసియున్నారు. నెల్లికుదురు మండలం, దుర్గ భవాని తండాకు చెందిన గుగులోతు నరేందర్, తన యొక్క వర్క్ బిల్లులను ఇప్పించుటకు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా కలెక్టరేట్ (10) ,రెవెన్యూ విభాగంకు చెందినవి (27) డిఆర్డిఓ (5), డిపిఓ (3), ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం (84) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి డైట్ మెనూ, సానిటేషన్, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల యొక్క స్థితిగతులు వారికి అందిస్తున్న సౌకర్యాలు ఉత్తమ ఫలితాలు సాధించుటకు తీసుకుంటున్న చర్యలను తనిఖీ చేయాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య తగిన ఏర్పాట్లను సమకూర్చాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత కార్యాలయాలు, (సమాజం) కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కలెక్టరేట్ లాబీలో డిఆర్డిఓ, మెప్మా మహిళా స్వయం సహాయక బృందాల చే ఏర్పాటుచేసిన స్టీల్ వాటర్ బాటిల్స్, జ్యూట్ బ్యాగులు , చేనేత వస్త్రాలు, జిల్లాలోని దుర్గాభవాని, మహిళ పొదుపు సంఘం, భవాని స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ఉద్యోగుల గృహాలలో సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ రహితంగా మార్చడం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా నాయక్, డి వి హెచ్ ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏ డి ఎస్ ఎల్ ఆర్ నరసింహమూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్ నాయక్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డి డబ్ల్యు ఓ ధనమ్మ, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఏపీడిఆర్డిఓ జయశ్రీ, మెప్మా పీడీ విజయ,తదితరులు పాల్గొన్నారు.

DPRO MHBD, వారిచే జారీ చేయనైనది.

# ఎమ్మెల్యే నాగరాజు ఇఫ్తార్ విందులు ఎలా ఇస్తారు

**-బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట ప్రతినిధి,24మార్చి,తరంగాలు:** గుడి కడితే బిచ్చగాళ్ళుగా తయారవుతారని మాట్లాడి హిందూ మతాన్ని అగౌరవపరిచిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఒక మతాన్ని గౌరవిస్తూ మరో మతాన్ని వ్యతిరేకించడం చాలా విడ్డూరంగా ఉందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి విమర్శించారు. ఒక మతంకు చెందిన ఓట్లను ప్రామాణికంగా తీసుకొని వాళ్లని మాత్రమే ఓటర్లుగా భావిస్తూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా మార్చుకుంటూ మిగతా మతాలను కులాలను పట్టించుకోకుండా వారికోసం విందులు ఏర్పాటు చేసి ప్రభుత్వ ధనాన్ని వాడుకొని విందులు ఇవ్వడం వల్ల వారి స్వలాభాన్ని మాత్రమే చూసుకుంటున్నారు తప్ప మిగతా మతాల వారిని మిగతా కులాల వారిని నియోజకవర్గ ప్రజలుగా వారి ఓటర్లుగా భావించడం లేదని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎన్నో కులాలు,మతాలు ఉన్న వారందరినీ కలుపుకొనిపోకుండా కేవలం ఒక వర్గాన్ని వారి ఓటర్లుగా సృష్టించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.గ్రామాల్లో కులాల వారిగా వారి వారి కులదేవతలను మొక్కుకుంటూ ఎన్నో పండుగలు జరుపుకుంటున్న వారి కోసం విందులు ఏర్పాటు చేసిన సందర్భాలు లేవు కానీ ఒక వర్గం కోసం ఎంపీ,ఎమ్మెల్యే విందులు ఏర్పాటు చేసి విందులు ఇవ్వడం వారి ఓటు బ్యాంకు రాజకీయానికి నిదర్శనమని అన్నారు.ఇప్పటికైనా మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ చేసే మోసాలను గమనించి వారికి చేస్తున్న అన్యాయాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలోని హిందూ బంధువులంతా ఒకటై కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ధ్యేయంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.

# బత్తిని రాజమ్మ దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




**ఆలేరు ఆర్సీ, మార్చి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని నమాత్పెల్లి గ్రామంలో భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బత్తిని రాములు గౌడ్ తల్లి కీర్తిశేషులు బత్తిని రాజమ్మ ఇటీవలనే మరణించగా, సోమవారం గ్రామంలో దశదినకర్మ నిర్వహించగా, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు నేత హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ అర్జునయ్య, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది,మాజీ ఎంపీపీ అతికేం లక్ష్మీనారాయణ గౌడ్, యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోల వెంకటేష్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు బత్తిని మల్లేశం, బత్తిని బాల నరసింహ, బత్తిని శ్రీనివాస్, బత్తిని శేఖర్, బత్తిని శ్రీధర్, బత్తిని వెంకటేష్, గ్రామస్తులు కొండాపురం ఉపేందర్, శ్రీనులు పాల్గొన్నారు.

# ఏకాగ్రత, పట్టుదలతో విద్యాను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 24 తరంగాలు:** సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ మండలంలోని ముత్యాలమ్మ గూడెం, ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహం, గూడూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ హై స్కూల్ (ఈఎంఆర్ఎస్) సందర్శించారు,ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు,పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని సూచించారు,ప్రతీ సబ్జెట్ వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి ఎలాంటి సందేహాలు ఉన్నా తీర్చాలని, స్టడీ ఆవర్ లో ఉన్నా పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ ఏమైనా ఇబ్బంది ఉందా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు,పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిల్లలకు సూచించారు, అలాగే ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అందరూ వసతి గృహాలను సందర్శించాలని సూచించారు.రాత్రి సమయాలలో నిరంతర విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి క్రిమి కీటకాలు, విషపురుగులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలని సూచించారు,ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సంబంధిత వార్డెన్లు ఉపాధ్యాయులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ ను సద్వినియోగం చేసుకోండి








**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**
**-క్షేత్ర స్థాయి లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**
**-ఈ నెల 25 నుండి 27 వరకు కొనసాగనున్న మేళ...**

**వరంగల్ ప్రతినిధి,24 మార్చి, తరంగాలు:** రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.సోమవారం సాయంత్రం ఈ నెల 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు జి.ఏం. కన్వెన్షన్ హాల్, నక్కలపల్లి రోడ్, రంగసాయిపేట, వరంగల్ యందు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పటిష్టంగా చేయుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూస్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ నిర్వహించడం జరుగుతుందని మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన 40 రైతు ఉత్పత్తిదారు సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన ప్రదర్శన స్టాల్స్ మరియు అమ్మకం వంటి కార్యక్రమాలు ఉంటాయని రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉద్దేశం, లక్ష్యాలు, విజయాలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి పొందేటటువంటి వివిధ బ్యాంకు లింకేజీ పథకాలు నిష్ణాతులైన శాస్త్రవేత్తల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం అందరూ రైతులకు అందించబడుతుందని ఇట్టి సదవకాశాన్నివినియోగించుకొవడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్య రాణి,జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ,తదితరులు పాల్గొన్నారు.







# చిన్న సినిమాకి పెద్ద ఆదరణ..

## 10 రోజుల్లోనే రికార్డు స్థాయిలో వసూళ్లు

ఈ మధ్య కాలంలో ప్రేక్షకుల తీర్పు మారింది. ఎంత పెద్ద స్టార్ ఉన్నా కూడా కథ బాగోలేకుంటే సినిమాని పక్కన పెట్టేస్తున్నారు. కథలో కంటెంట్ ఉంటే మాత్రం సూపర్ హిట్ చేస్తున్నారు. రీసెంట్‌గా కోర్ట్ అనే సినిమా చిన్న చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పెద్ద హిట్ అయింది. నేచురల్ స్టార్ నాని సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో ఈ మూవీ రూపొందింది.మౌత్ టాక్‌తోనే ఈ మూవీకి మంచి ఆదరణ లభించింది. విడుదలైన ఫస్ట్ రోజే రూ.8 కోట్లకు పైగా వసూళు చేసిన ఈ చిత్రం తాజాగా రూ.50 కోట్ల క్లబ్‌లో చేరింది.మార్చి 14న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది.మూవీ రిలీజ్ అయి పది రోజులు కాగా, ఈ పది రోజుల్లోనే రికార్డ్ స్థాయి వసూళ్లు రాబట్టింది. ఏకంగా రూ.50 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు చేసినట్లు టీం తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా అధికారిక పోస్టర్ రిలీజ్ చేస్తూ 'గొప్ప సినిమాను ఆదరిస్తోన్న ప్రేక్షకుల హిస్టారికల్ తీర్పు' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ సినిమాదాదాపు రూ.9 నుంచి రూ.10 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కగా, మూవీకి భారీగానే లాభాలు వచ్చాయి. కొత్త దర్శకుడు రామ్ జగదీశ్ 'కోర్ట్' మూవీని తెరకెక్కించారు. కోర్ట్ బ్యాక్ డ్రాప్ డ్రామాగా పోక్సో యాక్ట్ నేపథ్యంలో సినిమా రూపొందించగా.. ఇందులో శివాజీ, సాయికుమార్, రోహిణి, హర్షవర్ధన్, 'శుభలేఖ' సుధాకర్ ప్రధాన పాత్రలు పోషించారు. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. వీరిద్దరు కూడా తమ నటనతో ఆకట్టుకున్నారు. ఇక మంగపతిగా శివాజీ నటనకు మంచి మార్కులు పడ్డాయి. పాతకేళ్ల తర్వాత తనకి కరెక్ట్ రోల్ పడిందిని సక్సెస్ ఈవెంట్‌లో చాలా ఎమోషనల్‌గా మాట్లాడాడు శివాజి. మరి కొద్ది రోజులలో ఈ మూవీ ఓటీటీలోకి రానుంది. 'కోర్ట్' మూవీ డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ 'నెట్ ఫ్లిక్స్' రూ.9 కోట్లకు సొంతం చేసుకోగా.. థియేట్రికల్ రన్ పూర్తైన తర్వాత ఓటీటీలోకి స్ట్రీమింగ్ అయ్యే ఛాన్స్ ఉంది.

# కంటి చూపుతో చంపుతున్న దిశా!

అందాల ముద్దుగుమ్మ బాలీవుడ్ నటి దిశా పటానీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. లోఫర్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ చిన్నది.ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు అంతగా అవకాశాలు రాలేదు.కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ బ్యూటీ వరస సినమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. గ్లామర్ పాత్రలతో కుర్రకారును మాయ చేస్తుంది.అయితే తాజాగా ఈ అమ్మడు తన ఇన్ స్టాలో పలు ఫోటోలు పోస్టు చేసింది. అందులో ఐపీఎల్ ఓపెనింగ్ అంటూ షేర్ చేసిన ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.దిశా తాజాగా ఐపీఎల్ 2025 ఓపెనింగ్ సెరోమణిలో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. క్రిస్టల్స్‌తో తయారు చేయించిన డ్రెస్‌లో తన అందాలను ఆరబోతస్తూ, డ్యాన్స్ పుర్ఫామెన్స్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిందిదీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండటంతో, దిశా పటాని అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్ముడు అభిమానులు



# బ్యాడ్ టైం అంటే ఇదేనేమో..

-అట్టర్ ఫ్లాప్ మూవీ కోసం ఏకంగా రూ.700 కోట్ల మూవీని వదిలేసుకుందా?

తెలుగులో మహానటి సినిమాతో మంచి ఇమేజ్ అందిపుచ్చుకున్న అందాల ముద్దుగుమ్మ కీర్తి సురేష్.చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో ఈ భామ టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా మారింది. అయితే మొదట్లో అందాల ఆరబోతకి గిరిగీసుకుని కూర్చున్న కీర్తి సురేష్ బాలీవుడ్ చెక్కేశాక గ్లామర్ డోర్స్ తెరిచింది. సౌత్‌లో ఎక్స్‌పోజింగ్‌కు నో చెప్పిన 'మహానటి' ఉత్తరాదికి వెళ్లే సరికి గ్లామర్ డోర్స్ తెరిచింది. అయితే వ్రతం చెడినా ఫలితం దక్కలేదు. 'బేబీ జాన్' డిజాస్టర్ బాలీవుడ్ కెరీర్ డైలామాలో పడేట్లుచేసింది. విజయ్ నటించిన తేరి సినిమాకు రీమేక్ గా ఈ సినిమా తెరకెక్కగా, ఇందులో వరుణ్ ధావన్ సరసన కీర్తి నటించింది.భారీ అంచనాలతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా కీర్తికి బాలీవుడ్‌లో వరుస అవకాశాలు తలుపు తడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం అక్కా అనే వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. త్వరలో రొమాంటిక్ కామెడీలో నటించనుండగా, దీనికి సంబంధించిన ప్రకటన త్వరలో రానుంది. అయితే కీర్తి సురేష్ తన కెరీర్‌లో పెద్ద తప్పే చేసింది. బేబీ జాన్ కోసం బాలీవుడ్‌లో వచ్చిన పెద్ద ఆఫర్‌ను వదులుకొని చాలా బాధపడింది. గత ఫిబ్రవరిలో విడుదలైన ఛావా సినిమా ఎంత సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇందులో కథానాయికగా ముందుగా కీర్తి పేరునే అనుకున్నారట. ఆమెని సంప్రదించారట కూడా. అయితే ఆ సమయంలో బేబి జాన్ అవకాశం రావడంతో ఛావా సినిమాను వదులుకుంది. సినిమా రిలీజ్ తర్వాత తాను ఎంత పెద్ద తప్పు చేసిందనే విషయం అర్థమైంది కీర్తి సురేష్‌కి. ఈ ముద్దుగుమ్మ వదిలేసుకున్న ఛావా చిత్రం దాదాపు రూ. 700 కోట్లు వసూలు చేయగా, బేబి జాన్ దారుణంగా నిరాశపరిచింది. కీర్తి సురేష్ ఇలాంటి పెద్ద ఆఫర్‌ను వదులుకోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో మణిరత్నం తీసిన పొన్నియన్ సెల్వన్ సినిమాలో కుందవై పాత్ర కోసం త్రిష కంటే ముందు కీర్తి సురేష్‌ను అడగగా, అప్పటికే రజనీకాంత్ నటించిన అన్నాత్తే చిత్రంలో చెల్లెలి పాత్ర రావడంతో పొన్నియన్ సెల్వన్ వదులుకుంది. ఇప్పటికైన కీర్తి సురేష్ కెరీర్‌లో ఆచితూచి అడుగులు వేయాలి



# డార్లింగ్ ఫ్యాన్స్ బీ రెడీ..

## రాజా సాబ్ టీజర్ లోడింగ్..ఫ్యాన్స్‌కి ఫుల్ మీల్సే..!

డార్లింగ్ ప్రభాస్ చివరిగా సలార్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర పెద్ద విజయం సాధించింది. త్వరలో సలార్2ని కూడా తీసుకురానున్నాడు. అయితే ప్రభాస్ ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, అందులో ఆయన చేస్తున్న రాజా సాబ్ చిత్రం కూడా ఉంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హర్రర్ చిత్రం కోసం ఫ్యాన్స్ కూడా చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో చూపించబోతున్నాడట మారుతి. ఇప్పటికే మూవీకి సంబంధించిన గ్లింప్స్ విడుదలైంది. కాని తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు.చాలాకాలంగా 'ది రాజాసాబ్' మూవీకి సంబంధించి ఎలాంటి అప్డేట్స్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశలో ఉన్నారు. అందుకే వీలైనంత తొందరగా అదిరిపోయే టీజర్‌ని రిలీజ్ చేసేందుకు మారుతి ప్రణాళికలు రచిస్తున్నాడట. ఇప్పటికే ఇండస్ట్రీలోని తన సన్నిహితులకు మారుతి రఫ్ కట్ చూపించారని సమాచారం. ఇది చూసిన అందరి నోటా ప్రభాస్ నెవర్ బిఫోర్ అనే ఒకే మాట వినిపిస్తోంది. ప్రభాస్ లుక్స్, డైలాగ్స్ అదిరిపోయాయని అంటున్నారు. ఇందులో సోషల్ మీడియా పాపులర్ డైలాగ్ కూడా ఉంటుందని సమాచారం. ఇప్పటి వరకు ఈ చిత్రం హర్రర్ అని అందరు అనుకున్నారు. కాని మారుతి ఈ మూవీతో సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నాడట. టీజర్‌లో ఉండే షాట్‌లో స్టైల్, స్టెప్, థ్రిల్ కలగలిపి ఉండడం ప్రేక్షకులకు సర్ప్రైజింగ్‌గా అనిపిస్తుందట..వచ్చే నెలలో టీజర్ రిలీజ్ కి ప్లాన్ చేస్తుండగా, అందుకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయట. ఇక ఇప్పటివరకు షూట్ చేసిన సినిమా మొత్తం 3 గంటల 30 నిమిషాల ఫుటేజ్ రాగా, ఈ సినిమాని మూడు గంటలలోపే ఎడిట్ చేసి రన్?టైమ్ తగ్గించే పనిలో మూవీ టీమ్ ఉందట. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ బిజీ షెడ్యూల్ వల్ల సినిమా షూటింగ్ లేట్ అవుతుందని తెలుస్తోంది. ఇదే ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్లో రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉందని టాక్ నడుస్తోంది. ఇందులో బాలీవుడ్ సీనియర్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్రను పోషిస్తున్నారు.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com